keratam.in
కెరటం
(సామాన్యుడి ఆయుధం)
న్యూస్
www.digital.keratam.in
గురువారం, 22 జూన్ 2023



4

## సింగరేణిలో నిరంతర యోగా

## సీఎం కేసీఆర్‌తోనే...

# ప్రభుత్వ విద్య బలోపేతం

- మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునిక హంగులు
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య
- ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ ఫలితాలు...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

సీఎం కేసీఆర్‌తోనే ప్రభుత్వ విద్య మరింత బలోపేతం అవుతోందని, మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునిక హంగులతో కొత్త రూపాంతరం చెందుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం పర్యటించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పలు ప్రారంభోత్సవాలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారి చేతుల మీదుగా చేయడం జరిగింది. కళ్యాణపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సుమారు 10 లక్షల 60 వేల రూపాయలతో మన ఊరు మనబడి అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా ప్రారంభోత్సవం చేశారు. పాయం మంగయ్య గుంపు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 6 లక్షల 70 వేల రూపాయలతో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతున్నదని ఆయన అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారాయ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా మంచి వసతులతో నడుస్తున్నట్లు తెలిపారు సీఎం కేసీఆర్ గారు విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్ పుస్తకాలు దుస్తులు ఉదయం పూట ప్రత్యేకంగా రాగిజావను అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ అధిక నిధులు కేటాయించినట్లు చెప్పారు, ప్రభుత్వం కల్పిస్తున్న సకల సౌకర్యాలతో విద్యలో గుణాత్మక మార్పు వచ్చిందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం ఐటిఐ నీటు వంటి పరీక్షలలో మంచి ప్రతిభ కనపరుస్తున్నారని అన్నారు. విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు చేరికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు, రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలలో 7289 కోట్లతో రూపాయల నిధులతో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా మనూరు మనబడి చేపట్టి ప్రభుత్వ పాఠశాలలలో 12 రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల పాఠశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు చేరికలు జరుగుతున్న అన్నారు.









పేదల సొంతింటి కల నెరవేర్చడమే

## సీఎం కేసిఆర్ ఆశయం

- గృహ లక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరం లాంటిది
- కేసిఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకం
- సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ.3లక్షల సాయం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు
- మనసున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కి హృదయ పూర్వక ధన్యవాదాలు
- బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ

4



రైతు భీమాతో

## కుటుంబానికి ధీమా

- రైతన్న కుటుంబానికి అండగా సీఎం కేసీఆర్
- దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా అమలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- నాలుగు కుటుంబాలకి రైతు భీమా చెక్కుల పంపిణీ
- రూ.5 లక్షల చొప్పున 20 లక్షల రూపాయల విలువ గల చెక్కులు అందజేత

2

## బంగారు తెలంగాణలో

# ఉద్యమ నాయకులకు అన్యాయం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లో ఒక్కరోజు నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సంఘీభావం ప్రకటించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన కొత్తగూడెం సింగరేణి కార్మిక ప్రాంతం రుద్రంపూర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఒకరోజు నిరసన దీక్ష లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణం చేయించాలని, ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, స్వతంత్ర సమరయోధులకు ఇచ్చే విధంగా పెన్షన్, రైలు, బస్సు పాసులు మంజూరు చేయాలని, తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారులకు కనీస గుర్తింపు లేదంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క లతో రుద్రంపూర్ జేఏసీ పోరాటాల వివరాలను తెలిపి రుద్రంపూర్ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీంపాషా తదితరులు పాల్గొన్నారు.





# రైతు భీమాతో కుటుంబానికి ధీమా

- రైతన్న కుటుంబానికి అండగా సీఎం కేసీఆర్
- దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా అమలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- నాలుగు కుటుంబాలకి రైతు భీమా చెక్కుల పంపిణీ
- రూ.5 లక్షల చొప్పున 20 లక్షల రూపాయల విలువ గల చెక్కులు అందజేత

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు





బుధవారం జూపల్లి యాదమ్మ, తాటి పాపయ్య, ఏనిక అనసూర్య, తెల్లం శ్రీరాములు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రైతు బీమా చెక్కులను ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున మొత్తం 20 లక్షల రూపాయల విలువలు చెక్కులను వారి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలోని ఆలపల్లి అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, కరకగూడెం, పినపాక, మణుగూరు మండలాలలో, 2018 నుంచి 2022 వరకు 679 మంది రైతులకు 33 కోట్ల 95 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు అకారణంగా మరణం చెందుతే ఆ రైతు కుటుంబాలకు బీమా ఉండాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా అమలు చేస్తున్నదని అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలలో ఒకటి రైతు బీమా అని అన్నారు. రైతు బంధు పథకంతో పాటు రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులు ఎవరైనా అనుకోని ప్రమాదం వల్ల మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. రైతు బంధు పథకానికి అర్హులైన రైతులందరూ కూడా రైతు బీమా పథకాన్ని పొందవచ్చు అని అన్నారు. రైతు బంధుతో పాటు రైతు బీమా పథకానికి నిధుల విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు సీఎం కేసీఆర్ గారు రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం గురించి రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత కరెంట్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. సీఎం కేసీఆర్కి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుండగా రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.



### లయన్స్ క్లబ్ సేవలను అభినందించిన ఎంపీపీ బాదావత్ శాంతి

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

చుంచుపల్లీ మండల అధ్యక్షురాలు బాదావత్ శాంతి జీహెచ్ఎస్ బాబూ క్యాంప్ పాఠశాలను బుధ వారం సందర్శించారు. పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆద్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న చల్లని మినరల్ వాటర్ ఏర్పాటు పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండు వేసవిలో విద్యార్థినీ విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు చేస్తున్న తీరు పట్ల ఆమె లయన్స్ క్లబ్ సంస్థ సభ్యులను దాతలను అభినందించారు. అలాగే ఆమె పాఠశాల విద్యార్దులకు పాఠ్య పుస్తకాలను అందచేశారు. పాఠశాల సమస్యలను విద్యార్థులను, ప్రధానోపాధ్యాయురాలు మధురవాణిని అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మన బడి పనులు సకాలంలో పూర్తి అయ్యేటట్లు అధికారుల దృష్టికి తీసకెళతానని అన్నారు. ఈ కార్ర్యమంలో చుంచుపల్లి మండల కోఆప్షన్ మెంబర్ ఆరిఫ్ ఖాన్, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, సుబ్బారావు, రమేశ్, శంకర్ పాల్గొన్నారు.





### సీఎల్పీ నేత భట్టిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

వడదెబ్బ కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురైన బట్టి విక్రమార్కని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు కేతేపల్లి పాదయాత్ర శిబిరంలో వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారితోపాటు భోజనం చేశారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా పేద ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకుంటూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజలందరి కష్టాలను కచ్చితంగా నెరవేరుస్తామని ప్రజలకు భరోసానిస్తూ సాగుతున్నటువంటి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నాయకులు, మధిర శాసనసభ్యులు మల్లు బట్టి విక్రమార్కకి స్వల్ప అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న వారిని మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు కేతేపల్లి శిబిరంలో కలిసి వారి ఆరోగ్య బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోట్ల నాగేశ్వరరావుతో పాటు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం
- శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం నందు స్వామి వారిని దర్శించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు నిర్వాహకులు, పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న సీఎం కేసీఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా నియోజకవర్గ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సీఎం అయిన తర్వాత దేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, దేవాలయాలకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఆధ్యాత్మికంగా అన్ని పండగలకు సమ ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ సర్కార్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెట్టింది అన్నారు. తెలంగాణలో జరుపుకునే ప్రతి పండగలో సర్కార్ సాయమందించడంలో ముందు వరుసలో ఉంది దసరా బతుకమ్మ చీరలు, రంజాన్‌కి రంజాన్ తోఫా, మసీదులకు మరమ్మతులు, క్రిస్మస్ పండుగకు దుస్తులు, చర్చిలలో భోజన వసతి ఏర్పాటు చేసి మత పెద్దలకు పారితోషకం ఇచ్చి అక్కున చేర్చుకున్నదని అన్నారు.








## ఏరియా జిఎం క్యాలయంలో యోగా

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జనరల్ మేనేజర్స్ జక్కం రమేష్, ఎం.షాలెమ్ రాజు యోగా కార్యక్రమంలో పాల్గొని అధికారులు, ఉద్యోగులతో కలిసి యోగా ప్రతిజ్ఞ చేసి అనంతరం యోగా చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్స్ జక్కం రమేష్, ఎం.షాలెమ్ రాజు మాట్లాడుతూ యోగా దైనందిక జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగా చేయటం వలన శారీరకముగా గానే కాకుండా మానసికముగా కూడా ప్రశాంతముగా ఉంటుంది అన్నారు. మానసికముగా ప్రశాంతముగా ఉండటం వలన కంపెనీ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత మీదనే కాకుండా కార్మికుల సంక్షేమం, ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుం దని అన్నారు. ఉద్యోగుల కుటుంబీకులు కూడా యోగా పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. అదే విధముగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో ఆయా గనుల పిఓలు, డిపార్ట్మెంట్ అధిపతులు ఉద్యోగులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ జక్కం రమేష్, ఎం.షాలెమ్ రాజుతో పాటు టిబిజికేఎస్ వైస్. ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డిజిఎం(ఐఈ) యోహన్, ఏఎస్ఓ ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ఈ(ఈ అండ్ ఎం) పర్చేస్ బి.మాధవ్, ఐటి మేనేజర్ శేషశ్రీ, మేనేజర్ ఎన్విరాన్మెంట్ సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ మేనేజర్ డి.రమణా రెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పిఓ సుధాకర్, సేవ-ఆర్డినేటర్ సంగ రావు, యోగా గురువు మాధురి, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమకారుల నిరహార దీక్షకు ఎడవల్లి మద్దతు

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం,రుద్రంపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన కుటుంబాలను ఆదుకోవాలని, ఉద్యమమే ప్రాణంగా పనిచేసిన అనేకమంది ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించిందని స్వరాష్ట్రంలో ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని, ఉద్యమకారులకు అన్ని విధాల అండగా నిలవాలని కోరుతూ రుద్రంపూర్ ఉద్యమకారుల చేపట్టిన రిలే నిరాహార దీక్షను టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సందర్శించి సంఘీభావం తెలిపారు. అలాగే రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సరైన న్యాయం చేస్తామని ఈ విషయాన్ని ముందుగా రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అలాగే మేనిఫెస్టోలో ముందుగానే అమరవీరులకు ఏ కార్యక్రమాలు తాము చేస్తాము కూడా తెలియజేస్తామని అన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ అమరవీలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచూపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జీఎంకు సత్కారం

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్ పి నందు హెచ్.ఓ.డి, వి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, పదోన్నతిపై కార్పొరేట్ వెళ్తున్న సందర్భంగా వారికి "వీడ్కోలు సన్మాన సభ"లో ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, డి.ఎల్.ఆర్ కార్మికులు జక్కం రమేష్‌ను గజమాల పూలదండ, బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఏ.జి.ఎం పర్సనల్, సామ్యూల్ సుధాకర్, పివీకే మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ మదన్ మొహన్, ఎస్.ఎస్.ఓ రమణారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ జి.ఎం అనతి కాలంలోనే మైన్స్, ఓసి, డిపార్ట్మెంట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సమకూర్చడం జరిగింది. అలాగే ఉత్పత్తి ఉత్పాదకతలో మెరుగు పరచడంలో విశేష కృషి చేశారు. కొత్తగూడెం ఏరియాని ముందు వరుసలో ఉంచడంలో సఫలీకృతులయ్యారు.



అనంతరం జనవరి నెలలో ఆర్‌సిహెచ్‌పి నుండి అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన సందర్భంగా ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. డిఎల్ఆర్ ఉద్యోగులకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.సి. హెచ్.పి ఇంజనీర్స్, జె.లింగ, అజ్మీర శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి ఎస్.కె గౌస్, జి.ఎం కమిటీ ఎం.కేశవరెడ్డి, బ్రాంచి కమిటీ నిమ్మల రాజేశ్వరరావు, ఫోర్ మెన్స్, లింగాల శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఏఐటిసి సెక్రెటరీ గట్టయ్య, బి.ఎం.ఎస్, సెక్రటరీ కుమార్, ఐ.ఎన్.టి.సి సెక్రటరీ బిక్షపతి, హెచ్ఎంఎస్ సెక్రటరీ పూర్ణచంద్రరావు, నాయకులు డి.శేఖర్ బాబు, ఎండి జానీ, రాజేశ్వరరావు, శ్రీనివాస్, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు,పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణిలో నిరంతర యోగా

- డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికే శ్రీనివాస్
- సింగరేణిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**



9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ఆవరణలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, విశిష్ట అతిధిగా జి వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్ మాట్లాడుతూ... యోగా అంటే శరీరం మనస్సు, ఆత్మ కలయిక అని అన్నారు. మన భారతదేశంలో పుట్టినటు వంటి యోగా అంతర్జాతీయంగా గుర్తించబడి మానవాళికి ఆరోగ్యాన్ని పెంపొందిం చడానికి ఉపయోగ పడుతున్నటువంటి యోగాని సి అండ్ ఎండి ఎన్ శ్రీధర్ ఐఏఎస్ కంపెనీ వ్యాప్తంగా యోగాని విస్తృతంగా అమలు చేసి ఆరోగ్యమైన టువంటి ఉద్యోగులను తయారు చేసి సంస్థకి అందించడమే ధ్యేయముగా పని చేస్తున్నారని అన్నారు. సంవత్సరంలోనే జూన్ 21వ తేదీ సుధీర్ఘ పగలు కలిగిన రోజు అని అన్నారు. భారత దేశంలో యోగాను ఇంకా విస్తరింపజేయాలని స్వయంగా తాను నిత్యం యోగా ఆచరిస్తూ మానసికంగా, శారీరకంగా ఎంతగానో లబ్ధి పొందుతున్నానని వెల్లడించారు. చిన్నా, పెద్ద, స్త్రీ, పురుషులు అందరూ యోగాసనాలు ఆచరిస్తే ఎటువంటి రుగ్మతలు దరిచేరవని, నేడు అనారోగ్యం వస్తే లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, నిత్యం ఒక గంటపాటు యోగాసనాలు వేస్తే మన ఆరోగ్యానికి ఎంతో మేలుకలుగుతుందని అన్నారు. యోగా ఆచరణతో వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు పని సామర్థ్యం మెరుగవుతుందని, తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు, కంపెనీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు.

డైరెక్టర్ పి అండ్ పి జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మనంద రికీ తెలుసు మనిషికి కావలసినది చక్కటి ఆరోగ్యం, జీవనశైలి, దీనికి మన పూర్వీకులు అందించిన చక్కటి అస్త్రం యోగా అని అన్నారు. భారతదేశం యోగా విధానాన్ని ప్రపంచంలోని అన్ని దేశాలు అవలంబిస్తూ ఆరోగ్యమైన సమాజం నిర్మించుకుం టున్నాయని అన్నారు. అందరూ పాటించి చక్కటి ఆరోగ్యమైన సమాజం నిర్మించి దేశ అభివృద్ధికి పాటు పాడాలని కోరారు. జిఎం (వెల్ఫేర్ అండ్ ఆర్‌సి) కె.బసవయ్య మాట్లాడుతూ... యోగా వల్ల బీపీ, మధుమేహం వంటివి నియంత్రణలో ఉంటాయని, ముఖ్యంగా ఎక్కువ సేపు కూర్చుని పనిచేసే ఉద్యోగులు, పని ఒత్తిడికి గురి అయ్యేవారు రోజుకు కనీసం 30 నిమిషాలపాటు యోగా సాధన చేయడం వల్ల పూర్తిస్థాయి ప్రయోజనం పొందుతారన్నారు. యోగా ప్రతి ఒక్కరూ కుల మత లింగ వయసు తేడాలు లేకుండా అందరూ చేయవచ్చు నని, యోగా శరీరాన్ని మనస్సును ఏకీకృతం చేస్తుందని, విచక్షణ జ్ఞానాన్ని, ఆలోచన శక్తిని, జ్ఞాపక శక్తిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి యోగా ప్రతిజ్ఞ స్వీకరించి సామూహిక యోగాసనాలు వేశారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, జిఎంలు, శెశిధర రాజు, హనుమంతరావు, ఎల్‌వి గణపతి ఇతర జిఎంలు, డిజిఎంలు వెల్ఫేర్, సివిల్, ఎలెక్ట్రికల్ విభాగ అధికారులు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## ఏరియా జిఎం జక్కం రమేష్‌కి సన్మానం

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో బుధవారం కొత్తగూడెం ఏరియా జిఎంగా విధులు నిర్వహిస్తున్న జక్కం రమేష్ బదిలీ పై కార్పొరేట్ జిఎం సిపిపిగా వెలుతున్న సందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సిహెచ్‌పి నందు జక్కం రమేష్‌కి ఆర్‌సిహెచ్‌పి నందునందు పని చేసే అధికారులు, ఉద్యోగులు, అన్ని యూనియన్ల నాయకులు, కాంట్రాక్టు ఉద్యోగులు పూల మాలలతో, శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ కొత్తగూడెం ఏరియా జిఎంగా భాధ్యతలు స్వీకరించిన కొద్ది సమయములోనే కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యం సాధించటంలో కొత్తగూడెం ఏరియా ఉద్యోగులను ముందు ఉండి నడిపించిన జిఎం జక్కం రమేష్ గురించి, కొత్తగూడెం ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. అదే విధముగా కొత్తగూడెం ఏరియాలో నూతన జిఎం కార్యాలయము, కార్మికుల మరియు అధికారులకు నిర్మించే క్వార్టర్స్ మొదలుపెట్టడములో, సత్తుపల్లి నందు జిఎం క్యాంప్ కార్యాలయము ఏర్పాటు మరియు కమ్యూనిటి హాల్స్‌ను ఏసి సదుపాయం కల్పించటంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం జనవరి నెలలో అత్యధికముగా బొగ్గు రవాణా చేసిన సంధర్భముగా ఆర్‌సిహెచ్‌పి నందు పని చేసే ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను మరియు ఆర్‌సిహెచ్‌పి నందు పని చేసే కాంట్రాక్టు కార్మికులకు మిఠాయి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ తో పాటు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం(ఈ అండ్ ఎం) వి.వెంకటేశ్వర్లు, పివికే-5 గని మేనేజర్ మరియు కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, డివై.ఎస్ఈ అజ్మీర శ్రీనివాస్, జే.లింగా, పిట్ సెక్రటరీలు ఎస్‌కే.గౌస్, గట్టయ్య, కుమార స్వామి, బిక్షపతి, పూర్ణచందర్ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

### పేదల సొంతింటి కల నెరవేర్చడమే

# సీఎం కేసీఆర్ ఆశయం

- గృహ లక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరం లాంటిది
- కేసీఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకం
- సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ.3లక్షల ఆర్థిక సాయం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు
- మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి హృదయ పూర్వక ధన్యవాదాలు
- బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ

**శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)**



పేదల సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రధాన ఆశయమని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ అన్నారు. గృహలక్ష్మి పథకం అందుకు సంబంధించిన గైడ్ లైన్స్ జి.ఓ విడుదల చేసిన సందర్బంగా సీఎం కేసిఆర్‌కు లావుడ్య పూర్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గృహ లక్ష్మి పథకం కేసిఆర్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం లాంటిదన్నారు. కేసిఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకమని పేర్కొన్నారు. సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ.3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు చొప్పున మొత్తం 4లక్షల ఇండ్లు నిర్మాణానికి రూ.7,350 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. నిత్యం పేదల సంక్షేమం కోసమే ఆలోచించే మనసున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కి పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ తన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వనమా బహిరంగ చర్చకు సిద్ధమా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సవాల్ విసిరారు.బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో పలు మున్సిపల్ వార్డుల్లో పర్యటించి బీఎస్పీ పార్టీ "జెండా- ఎజెండా" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి పార్టీ విధివిధానాలు తెలిసేలా ప్రచారాన్ని, కరపత్రాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ఏమీ అభివృద్ధి జరగలేదని,ఈ విషయంలో నియోజకవర్గంలోని ఏ మండల కేంద్రానికి వచ్చయినా సరే స్థానిక ఎమ్మెల్యే వనమాతో చర్చించేందుకు సిద్ధమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన వనమా తనకు ఇవే చివరి ఎన్నికలని,ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

గెలిచిన వెంటనే అధికార పార్టీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు తహతహలాడరని అన్నారు.ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా నియోజకవర్గ అభివృద్ధి అంటూ చెప్పి పార్టీ ఫిరాయించారని,ఇవన్నీ నియోజకవర్గం ప్రజలకు తెలుసునని తెలిపారు.అయితే ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కనీస అవసరాలైన మంచినీటి, విద్యుత్ కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చే



కిన్నెరసాని పైప్ లైన్ నిర్మాణం అతిపెద్ద కుంభకోణమని,ఇప్పటికీ,ఎప్పటికీ లీకేజీలు జరుగుతూనే ఉంటాయని అన్నారు.

కొత్తగూడెంకు మంజూరైన 132/33 కేవీ సబ్ స్టేషన్ విషయంలో కూడా ఎమ్మెల్యే వనమా ఎలాంటి చొరవ చూపించక పోవడం వల్ల పుణ్యకాలం కాస్తా అయిపోతుందని,ఏ మొహంతో మళ్లీ ఎన్నికలకు వస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజలు ఒకవైపు నిరంతర విద్యుత్ కోతలు ప్రతిరోజు మంచినీటి ఇబ్బందులతో సతమవుతమవుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలపై స్పందించలేని ఏ ఒక్కరికి,ఏ పార్టీకి ఓట్లు అడిగే కనీస అర్హత లేదని అన్నారు.అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిం చేందుకు అలుపెరుగని పోరాటం చేసేది ఒక్క బీఎస్పీ అని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పోలే కనకరాజు,దాసరి జేసింగ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు



## ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు ఘన నివాళి

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం నందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి 12 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాండ్లు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ఎన్నో కలలు కన్న ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ కోసం ధారపోసి ఆజన్మ బ్రహ్మచారిగా ఉండి చివరికి తెలంగాణను చూడకుండానే ప్రాణాలు విడిచిన త్యాగమూర్తి అని అభివర్ణించారు. కార్యక్రమం అనంతరం ఉమ్మడి జిల్లాకు గ్రేడ్ వన్ గ్రంథా పాలకుడుగా ఉండి మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు అనారోగ్యంతో స్వర్గస్తులు అయినటువంటి అనంత రెడ్డికి ఆత్మ శాంతి చేకూరాలని గ్రంథాలయంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి దేవి, జి.మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్టులో యోగా దినోత్సవం

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ ట్రైనర్ కమల రాణి న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చేత యోగాసనాలు చేయించారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ధైనందిన జీవితంలో ప్రతిరోజు యోగ చేయడం వల్ల గొప్ప ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యామ్ శ్రీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సులోచన, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది పలివెల సాంబశివరావు, సీనియర్ జూనియర్, మహిళ న్యాయవాదులు, సి ఏ ఓ అనిత వాణి,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దాం

- రేపు ఎల్లన్న 27వ వర్ధంతి సభను జయప్రదం చేయండి
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

ప్రజల నుండి ప్రజల్లోకి అనే నినాదంతో ప్రజా పందా మార్గంలో ప్రయాణించి 27 సంవత్సరాల క్రితం పోలీస్ ఎన్కౌంటర్లో అమరత్వం పొంది ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచాడని ఆ యోధుని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ నాయిని రాజు అన్నారు. ఇల్లందు పట్టణం ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో బుధవారం ప్రజాపంథా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్,ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలను సమీకరించి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఎల్లన్న ను ఆనాటి ప్రభుత్వం టార్గెట్ చేసి ఎల్లన్న ను చంపేస్తే ప్రజాపంథా




ఉద్యమాన్ని నిర్మూలించవచ్చని కలలుగని పోలీసులచే హత్య చేయించారని అన్నారు. ఎల్లన్న మరణం ఏజెన్సీ ప్రాంత ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అయినా ప్రజలు ప్రజాపంథా జెండాను వదలకుండా ఎల్లన్న మార్గంలో నేటికీ ప్రయాణిస్తున్నారని తెలిపారు. దేశంలో మోడీ రాష్ట్రంలో కెసిఆర్ మతతత్వ,ఫ్యూడల్ విధానాలతో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తూ సంపన్నులకు రాయితీలు కల్పిస్తూ నిరుపేదల నడ్డి విరుస్తున్న సందర్భంలో దేశ ప్రజలను ఐక్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా వెల్లువను తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో మాట్లాడడమే నేరంగా భావిస్తూ ప్రజాసంఘాల నాయకుల మీద రచయితలు, కవులు,కళాకారుల పైన బ్రిటిష్ కాలం నాటి ఊపా చట్టాలను అమలు చేస్తూ నిర్బంధించే కుట్ర కేసులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. జూన్ 23న జరిగే వర్ధంతి సభకు ముఖ్య వక్తలుగా ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి తదితరులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ ప్రజాబందా జిల్లా నాయకులు ఆర్ఎస్సీ బోస్, బుర్ర వెంకన్న, డివిజన్ నాయకులు గంగాధర భాస్కర్ పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఇల్లందు పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు,శేషయ్య,కొర్స కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి

శామ్, జూన్21(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడం జరిగింది. తెలంగాణ సిద్ధాంతకర్త, నాలుగున్నర కోట్ల ప్రజలకు ఆశాజ్యోతి, మన తెలంగాణ రూపశిల్పి జయశంకర్ తెలంగాణ రక్షణ సమితికి బ్రాడ్ అంబాసిడర్‌గా ఉన్నారని, మా తెలంగాణ రక్షణ సమితికి దిక్సూచి కొత్తపల్లి జయశంకర్ అని తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులర్పించడం జరిగింది. తెలంగాణ ప్రజల ఆశలకు, ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ మేనిఫెస్టోని రూపొందించారని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఇటుకల మాధవి, రాగం కుసుమ, పూజల లక్ష్మి,, కూటాల దుర్గ, మర్మం పార్వతి, ఇటుకల వెంకట్, కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు